ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

శనివారం, జులై 11, 2026

# అశ్వినీ వైష్ణవ్ తిన్నరు పానీపూరి..

## జెల్దీ కొట్టిన్రు యూపీఐ గిరీ! నెట్టింట వీడియో ఫుల్ వైరల్ భాయ్!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 11:** కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ హైదరాబాద్ పర్యటనలో ఒక ఇంట్రెస్టింగ్ ముచ్చట జరిగింది. హెచ్ఐసీసీ లో మన కిషన్ రెడ్డి సారుతో కలిసి 'వికసిత్ భారత్ 2047 - సాంకేతికత పాత్ర' సదస్సుకు వచ్చిన ఆయనకు.. అక్కడ ఉన్న ఒక చాట్ బండార్ స్టాల్ భలే నచ్చింది. ఇంకేముంది.. ప్రోగ్రామ్ ఉన్నా సరే, స్టాల్ కాడికి పోయి "నాకో ప్లేట్ పానీపూరి ఇయ్యి భాయ్" అని ఆర్డర్ చేసిండు.స్టాల్ వాళ్లు పూరీలు, గ్లాసుల పానీ, మసాలా స్టఫ్ రెడీ చేసి ఇయ్యగానే కేంద్రమంత్రి సారు టేస్ట్ చూసి ఫుల్ ఖుష్ అయ్యిండు.తిన్నంక జేబులోంచి క్యాష్ తీయకుండా.. గ్యాప్ లేకుండా తన మొబైల్ తీసి యూపీఐ ద్వారా రూ. 175 స్కాన్ చేసి కొట్టేశారు.గల్లీల ఉండే తోపుడు బండ్ల కాడి నుంచి పెద్ద పెద్ద మాల్స్ దాకా మన ఇండియాలో డిజిటల్ పేమెంట్స్ ఎట్లా దూసుకుపోతున్నాయో చెప్పడానికి ఈ పానీపూరి ముచ్చట ఒక కిరాక్ ఉదాహరణగా నిలిచింది. మంత్రిగారు లోకల్ స్టాల్ వాళ్లతో నవ్వుతూ మాట్లాడిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండింగ్ అవుతోంది!




ఇగ తిప్పలు గిట్ల కాదు.. కల్యాణలక్ష్మి పైసలు డైరెక్టు ఖాతాల్నే!

2




వికసిత్ భారత్-2047 లక్ష్యంతో టెక్నాలజీ విప్లవం.. హైదరాబాద్‌కు 3 బుల్లెట్ ట్రైన్ కారిడార్లు.!

2



వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం.. 19కు చేరిన తెలుగు పర్యాటకుల మృతుల సంఖ్య

2



న్యూజిలాండ్‌లో కన్నీళ్లు పెట్టుకున్న ప్రధాని మోదీ.. ఆ గిఫ్ట్‌ను చూపిస్తూ స్టేజ్ పైనే భావోద్వేగం!

3

# యాడ చూసినా సర్వే లొల్లి..

- టైం ముంచుకొస్తోంది మళ్లి.!
- జర ఓటు చూస్కోన్రి జల్దీ..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 11:**

అంబర్ పేటలో ఏ బస్తీల్లో ఇప్పుడు ఎటు పోయినా ఒక్కటే ముచ్చట నడుస్తోంది. ఎలక్షన్ కమీషన్ పెట్టిన కొత్త రూల్స్ తోని ఓటర్ల సర్వే కథ ఫుల్ గందరగోళంగా తయారైంది. అటు చూస్తే టైం గిర్రున తిరుగుతూ ముంచుకొస్తోంది.. ఇటు చూస్తే ఆఫీసుల చుట్టూ తిరిగినా తిప్పలు తప్పవు. పాత రికార్డులు వెతకలేక, పేర్లల్లా స్పెల్లింగ్ తప్పులు పడి జనాలు తలలు పట్టుకుంటున్నారు. జల్దీ అలర్ట్ కాకపోతే మీ ఓటు గాల్లో కలిసిపోయే ప్రమాదం ఉందంటూ ఆఫీసర్లు నెత్తి నోరు బాదుకుంటున్నారు.



### బస్తీలల్లా నడుస్తున్న బేజారు.. ఇంటింటికీ రాణి బీఎల్ఓలు

చాలా చోట్ల బీఎల్‌వోలు ఇండ్ల దాకా రాకుండా లోకల్ లీడర్ల చేతుల్లో ఫారాలు పెట్టి పోతున్నారనే టాక్ నడుస్తోంది. దీంతో ఫారాలు ఎట్లా నింపాలో తెల్వక పబ్లిక్ పరేషాన్ అవుతున్నాయి. ఇక చిత్రవిచిత్రమైన తప్పులు.. తాత పేరు ఒకకాడ, తండ్రి వయసు ఇంకొకకాడ పడి లిస్టులన్నీ ఉల్టా పల్టా అయినయి. వయసుల తేడాలు, అడ్రస్ ల మార్పులతో ఫుల్ కిరికిరి అవుతోంది.ఇక.. కిరాయి దారుల తిప్పలు.. ఇండ్లు మారినోళ్లు, అద్దెకుండేటోళ్లకు పాత రికార్డులతో మ్యాపింగ్ కాక ఏం చేయాలో తెలుస్తలేదు.

### మరి దీనికి తోవ ఏంది భాయ్ అంటే

ఆన్‌లైన్‌లో గుద్ది పడేయండి మరి.. మీకు చేతి ఫారాలు అందకపోతే టెన్షన్ పడకండి. గుప్ చుప్ గా ఎలక్షన్ కమీషన్ వెబ్‌సైట్ voters.eci.gov.in లోకి పోయి మీ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి, ఆధార్ కార్డు ప్రకారం వివరాలు ఆన్‌లైన్‌లోనే సబ్‌మిట్ చేస్కోండి.

### హెల్ప్ డెస్కులను వదలకండి

నియోజకవర్గ వ్యాప్తంగా పలు రాజకీయ పార్టీలకు చెందిన లోకల్ సెంటర్లలో స్పెషల్ హెల్ప్ డెస్కులు పెట్టారు. అక్కడికి పోయి మీ అప్లికేషన్ లోని తప్పులను బీఎల్‌ఓల తోని జల్దీ సరిచేయండి. డ్రాఫ్ట్ లిస్ట్ కోసం కన్నేసి ఉంచండి..

ఒకవేళ ఇప్పుడు మిస్ అయినా గాభరా పడొద్దు. త్వరలోనే డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ రిలీజ్ చేస్తారు. ఆ తర్వాత ఫారం-6 లేదా ఫారం-8 పెట్టి మళ్లీ తప్పులు దిద్దుకోవడానికి, కొత్త ఓటు నమోదులో ఇంకో ఛాన్స్ దొరుకుతుంది.ఇగ ఆఖరి మాట ఏందంటే.. ఎలక్షన్ల నాడు ఓటు వేసి మన పవర్ చూపించాలంటే.. ఇప్పుడే ఈ సర్వే లొల్లిని సెట్ చేసుకోవాలి. లేదంటే ఓటు గాల్లో గతం గతాః అంతే.. జల్దీ చెక్ చేస్కోండి మరి..!



# అంబర్‌పేటల కాలేరు రౌండ్స్..

### ఓటరు హెల్ప్ డెస్కుల వద్ద ఎమ్మెల్యే !

### ఇంటింటికీ తిరుగుతూ ఫారాల చెకింగ్..

### ఓటు భద్రంగా ఉండాలని ఎమ్మెల్యే ప్యాకింగ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 11:** అంబర్‌పేట డివిజన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఓటర్ల సహాయ కేంద్రాలను లోకల్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ స్వయంగా విజిట్ చేసి తిప్పలను అడిగి తెలుసుకున్నడు. చెన్నారెడ్డి నగర్ సీ బ్లాకులో బీఆర్ఎస్ లీడర్ మల్లికార్జున యాదవ్ పెట్టిన డెస్క్‌తో పాటు ఆజాద్ నగర్, ప్రేమ్ నగర్, న్యూ ప్రేమ్‌నగర్, నరేంద్ర నగర్ బస్తీల్లో ఉన్న హెల్ప్ డెస్కుల వద్దకు వెళ్లి గ్రౌండ్ రిపోర్ట్ చూశారు. బీఎల్‌ఓలు, బీఎల్‌ఏ లతో కలిసి ఎమ్మెల్యే కాలేరు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను చేతుల్లో పెట్టిండు. గల్లీల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ "మీకు ఫారాలు అందినయా భాయ్? ఏమన్నా కిరికిరి ఉందా?" అని జనాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రోగ్రామ్‌లో డివిజన్‌లో బీఆర్ఎస్ ప్రెసిడెంట్ సిద్ధార్థ ముదిరాజ్, సెక్రటరీ జాఫర్‌తో పాటు లోకల్ లీడర్లు పాల్గొని ఓటర్లకు అవగాహన కల్పించిండు. టైం దగ్గర పడుతున్నదని జనాలు జల్దీ హెల్ప్ డెస్కులను వాడుకోవాలని కోరిండు ..



# కాలేరు చదువుల కానుక కిర్రాక్..

### సర్కారు పోరగాళ్లకు ట్యూషన్ పక్కా!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 11:** అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గోల్నాక లంక ఏరియాలోని సర్కార్ స్కూల్ పిల్లల కోసం ఒక నయా ప్రోగ్రామ్‌కు శ్రీకారం చుట్టిండు. 6వ, 7వ తరగతి చదివే పోరగాళ్లు చదువుల టాప్ లేపాలనే ఉద్దేశంతో.. గత కొన్ని నెలలుగా తన సొంత జేబులోంచి పైసలు పెట్టి స్పెషల్ ట్యూషన్ క్లాసులు నడిపిస్తున్నారు.పిల్లల చదువుల కోసం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఉచితంగా ట్యూషన్ చెప్పడమే కాకుండా.. రోజూ పొద్దుగాల కడుపు నిండా మంచి టిఫిన్ కూడా ఎమ్మెల్యే ఖర్చులతోనే పెడుతున్నడు. ట్యూషన్ ఫీజుల మొత్తం కూడా ఆయనే భరిస్తున్నడు. పైసల్లేకబడిపోకూడదని, గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్ల లెక్కనే మెరుగైన విద్య అందించి వాళ్ల లైఫ్ సెట్ చేయాలనే సంకల్పంతో కాలేరు ఈ విద్యాభ్యాసం వెనుక నడిపిస్తున్నారు.

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చేస్తున్న ఈ మంచి పనికి బస్తీ జనాలు "శభాష్ ఎమ్మెల్యే సారు" అంటూ తెగ మెచ్చుకుంటున్నారు.



# కెంచె రవికుమార్ మార్కు లీడర్‌షిప్..

### స్వామి దయానంద్ స్కూళ్ల పసందుగ పిల్లలకు బ్యాడ్జీల పండుగ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 11:**

బాగ్ అంబర్‌పేట్ తురాబ్ నగర్‌లోని స్వామి దయానంద్ హైస్కూల్‌ల శనివారం స్టూడెంట్ కౌన్సిల్ ప్రమాణ స్వీకారం పసందుగా జరిగింది. ఐసీఎంటీఎఫ్ ఆవుల నిరంజన్ సమక్షంలో కొత్తగా గెలిచిన పోరగాళు క్రమశిక్షణతో ఉంటామని ఒట్టు వేసుకున్నారు. ఈ ప్రోగ్రామ్‌లో ముఖ్యంగా నిలిచిన విద్యాసంస్థల చైర్మన్ కెంచె రవికుమార్ పిల్లలకు బ్యాడ్జీలు తొడిగి మురిసిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "లీడర్‌షిప్ అంటే గుత్తేదారీ కాదురా భాయ్..

అది తోటి స్టూడెంట్స్ కి, సమాజానికి సేవ చేసే పెద్ద బాధ్యత" అంటూ పిల్లల్లో జోష్ నింపారు. స్కూల్ నుంచే డిసిప్లిన్ అలవర్చుకొని దేశానికి ఆదర్శంగా నిలవాలన్నరు..చార్జ్ తీసుకున్న చాంపియన్లు వీళ్లే..హెడ్ బాయ్ ఢ గర్ల్: కె. వర్షిత్, ఎం. సాయి తేజస్విని, కల్చర్ ఢ స్పోర్ట్స్: కృత్తిక, ఆసిఫ్ , హౌస్ కెప్టెన్లు: అపర్ణ (అర్జున), ముబీన్ (ధ్రువ), సుహాన (కృష్ణ), కౌశిక్ (రామ) లు ఉన్నరు.ఈ ముచ్చటలో స్కూల్ కరస్పాండెంట్ కెంచె పద్మలతతో పాటు టీచర్లు రాయప్ప చౌదరి, జ్యోత్స్న పూజారి, మాలతి, మాలవిక, బాలకృష్ణ , ప్రణయ్, సుప్రియ, పేరెంట్స్ పాల్గొని కొత్త లీడర్లకు 'ఆల్ ద బెస్ట్' చెప్పిన్రు

# 27న జర్నలిస్టుల "ఛలో పార్లమెంట్".. ఢిల్లీ జంతర్ మంతర్ ల ధర్నా మెంట్!

### రైల్వే కన్సెషన్స్, పెన్షన్ల కోసం కిరికిరి..

### ఢిల్లీల గొంతు విప్పనున్న టీడబ్ల్యూజేఎఫ్..

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 11:** కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల పంచాయితీలను తెంపాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 27వ తేదీన "తెలంగాణ జర్నలిస్టుల ఛలో పార్లమెంట్" ప్రోగ్రామ్ పెట్టింది.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల టైంలోనే జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా కొట్టబోతున్నట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, సెక్రటరీ తన్నీరు శ్రీనివాస్ శనివారం నాడు సిటీల గట్టిగా జెప్పిన్రు. జర్నలిస్టుల డిమాండ్లు ఏందంటే.. బంద్ చేసిన 50% రైల్వే రాయితీ పాసులను మళ్లా జల్దీ చాలూ చేయాలి. రక్షణ చట్టం ఢ పెన్షన్: గల్లీల దాడులు ఎక్కువైనందున "జర్నలిస్టుల రక్షణ చట్టం" తేవాలె. రిటైర్డ్ జర్నలిస్టుల కోసం "నేషనల్ పెన్షన్ స్కీమ్" పెట్టాలె...

మీడియా కమీషన్: పాత ప్రెస్ కౌన్సిల్ జాగాల "నేషనల్ మీడియా కమీషన్" వేసి, డిజిటల్-ఎలక్ట్రానిక్ మీడియాకు ఫుల్ చట్టబద్ధత ఇయ్యాలె. ఈ ఢిల్లీ ధర్నాకు మన తెలంగాణ గల్లీ నుంచే కాకుండా యూపీ, ఢిల్లీ ఐఎఫ్ డబ్ల్యూజే లీడర్లు కూడా తోడవుతున్నారు. జర్నలిస్టులంతా పెద్ద సంఖ్యలో వచ్చి ఈ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలని లీడర్‌లు కోరుతున్నరు..



# ప్రజా సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పంజా..

### అఫీసర్లతో కలిసి రేపే బస్తీబాట!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 11:** రేపు ఆదివారం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అంబర్‌పేట్ నియోజకవర్గంలో గిర్రున తిరిగి, పబ్లిక్ తిప్పలను లైవ్‌లో చూసేందుకు పాదయాత్రకు రెడీ అయ్యిండు. ఈ ముచ్చటను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ ఇయ్యాల సిటీ ఆఫీసుల ప్రెస్ మీట్ పెట్టి చెప్పిండు. అఫీసర్లను కూడా వెంటబెట్టుకొని కిషన్ రెడ్డి గల్లీ గల్లీ తిరుగనున్నారని.. కన్నె రమేష్, శ్యామ్ రాజ్ లాంటి లీడర్లంతా కలిసి ఈ పర్యటనను విజయవంతంగా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కిషన్ రెడ్డి పర్యటన రూట్ మ్యాప్.. ఎప్పుడెక్కడ ఉంటారో చూస్కోండి బాస్..కాచిగూడ (ఉ. 10:00 - 12:00): కూత్బిగూడ గణేష్ టెంపుల్ నుండి స్టార్ట్ , చప్పల్ బజార్, లింగంపల్లి మీదుగా గుజరాతీ భవన్ దాకా...గోల్నాక (మ. 12:00 - 02:00).. అశోక్ నగర్, జిందా తిలిస్మత్ నగర్ నుండి కింగ్స్ కన్వెన్షన్స్ వరకు,

అంబర్‌పేట్ (మ. 03:00 - 05:00).. గ్రీన్‌ల్యాండ్ హోటల్ నుండి పటేల్ నగర్ మీదుగా చెన్నారెడ్డి నగర్ దాకా...బాగ్ అంబర్‌పేట్ (సా. 05:00 - 07:00): రెడ్ బిల్డింగ్ చౌరస్తా నుండి అయ్యప్ప టెంపుల్ రోడ్ మీదుగా నందన వనం కాలనీ దాకా...ఇగ నల్లకుంట (రా. 07:00 - 09:00). జగదాంబ ట్రేడర్స్ నుండి కాలనీ, తిలక్ నగర్ మీదుగా మహేష్ పాన్ షాపు దాకా కిషన్ రెడ్డి సారు షెడ్యూలు కాగా...అంబర్‌పేట జనాలు మీ డివిజన్ల టైమింగ్స్ చూసుకొని, సమస్యలుంటే కిషన్ రెడ్డి సారుకు చెప్పేయడానికి రెడీగా ఉండున్రి మరి..

# కాళేశ్వరం లొల్లి.. మాటలకే ఈటల బలి!

### సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 11:** కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ లీడర్లు, వాళ్లకు సపోర్ట్ చేస్తున్న బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అడ్డగోలు అబద్ధాలు చెప్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి శనివారం సెక్రటేరియట్ ప్రెస్ మీట్ లో ఫుల్ ఫైర్ అయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో నీళ్లు అస్సలు నింపొద్దని ఎన్డీఎస్ఏ గట్టిగా జెప్పినా.. వినకుండా జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నరు.

కళ్లముందు నీళ్లు పారుతుంటే డైరెక్ట్ గా ఎత్తిపోయొచ్చు కదా అని మాట్లాడుతున్నారు. గట్లనే ఉంటే లక్ష కోట్లు పెట్టి బ్యారేజీలు ఎందుకు కట్టినట్టు.. పారే నీళ్లను ఆపి ఎత్తిపోయడానికే బ్యారేజీలు కావలె. కన్నెపల్లి కాడ 93.5 మీటర్ల దాకా నీళ్లు నిలిపితేనే లిఫ్ట్ చేయడం కుదురుతది.. అంతేకానీ గాల్లో ఎత్తిపోయలేం అని చెప్పిండు.ఈటల రాజేందర్ అంటే మాకు ఫుల్ రెస్పెక్ట్ ఉందని, కానీ హరీశ్ రావు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను పట్టుకొని మాట్లాడి తన గౌరవాన్ని తానే గంగలో కలుపుకున్నారని అన్నడు. గులాబీ లీడర్ల వాయిస్‌నే బీజేపీ ఎంపీ వినిపించడం ఏంది బై అంటూ ప్రాజెక్టులు కుప్పకూలేలా చేసి, ఇప్పుడు తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నారంటూ రేవంత్ లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చిండు.

# అయోధ్య విరాళాల లొల్లి.. సీబీఐ ఎంక్వైరీ వేయాలె మల్లీ!..

### మరి..వీహెచ్ డిమాండ్ గిట్ల ఉంటది బై!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జులై 11:** అయోధ్య శ్రీరామ మందిరం భక్తుల విరాళాల పైసల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని, సమీక్ష వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని తెలంగాణ సర్కార్ సలహాదారు వి. హనుమంతరావు గట్టిగా డిమాండ్ చేశారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా మానకొండూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో రామోజీపేట, ఇల్లంతకుంట మండలాల్లో శనివారం "మౌన దీక్ష" నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌కు వీహెచ్‌తో పాటు లీడర్లు తొలుపునూరి కృష్ణ గౌడ్, లక్ష్మణ్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, దిలీప్ కుమార్ కలిసి తరలివెళ్లారు.



తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి కిరికిరిపై సీబీఐ దర్యాప్తు చేయించిన్రో.. అయోధ్య విరాళాల పంచాయితీపై కూడా గట్లనే ఎంక్వైరీ పెట్టాలని వీహెచ్ గుర్తు చేశారు. రాముడి పేరు చెప్పి బీజేపీ భక్తుల మనోభావాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. పైసల గోల్‌మాల్‌కు బాధ్యులైన ముఠాను పట్టుకొని కఠినంగా శిక్షించాలని హన్మంతన్న డిమాండ్ చేసిండు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



## 'ఫిఫా' సంచలన నిర్ణయం.. అమ్మకానికి వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ పిచ్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** ఫుట్‌బాల్ ప్రపంచకప్ క్రేజ్‌ను క్యాష్ చేసుకునేందుకు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య ఓ వినూత్న నిర్ణయం తీసుకుంది. జులై 19న న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియంలో జరగబోయే ఫిఫా ప్రపంచకప్ గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ కోసం ఉపయోగించే అసలైన గడ్డి మైదానాన్ని చిన్న చిన్న ముక్కలుగా చేసి అభిమానులకు విక్రయించనుంది. అయితే, ఫుట్‌బాల్ చరిత్రను తమ సొంతం చేసుకోవాలనుకునే కలెక్టర్లు, డైహార్డ్ ఫ్యాన్స్ కోసం 'ఫిఫా' వెరైటీ ఆఫర్‌ను డిజిటల్ స్టోర్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది.'ఫిఫా' అధికారికంగా ప్రకటించిన 'పీస్ ఆఫ్ ది పిచ్ – ఫౌండేషన్ ఎడిషన్' (గ్రాఅవవివ శీట్ ష్ట్రవ ూఱ్‌ష్ట్ర) కింద లభించే ఒక్కో గడ్డి ముక్క ధరను 450 అమెరికన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.42,989గా నిర్ణయించారు. ఈ గడ్డి ముక్కలు పాడవకుండా ఉండేలా ప్రీమియం యాక్రిలిక్ డిస్‌ప్లే బాక్స్‌లో భద్రపరిచి, దాంతో పాటు ఒక అథెంటిసిటీ ఫిల్మ్, స్పెషల్ యూఎస్‌బీ మెమొరీ స్టిక్‌ను కలిపి ఒక లగ్జరీ బాక్స్‌లో ప్యాక్ చేసి అందించనున్నారు. టార్గెట్‌గా పెట్టుకుంది.



## ఊరి కొడుకు పోయినంత పరేషాన్..

### కన్నీళ్లతో ఆంబోతుకు ఊరంత వీడ్కోలు!

**ఇయ్యాల్టి న్యూస్,భద్రాద్రి, జూలై 11:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొమరారం గ్రామంలో ఒక మూగజీవం చావు ఊరంతటినీ కన్నీటి సంద్రం చేసింది. కొన్నేళ్ల క్రితం బొడ్రాయి పండుగ నాడు ఊరి పెద్దలంతా కలిసి తెచ్చుకున్న ఆంబోతు.. ఆ ఊరికి కేవలం పశువుల కాకుండా, అందరి ఇంట్లో సొంత బిడ్డలా కలిసిపోయింది. గత వారం రోజులుగా బాలేకపోతే తమ ఇంట్లో మనిషికి బాలేనట్టే డాక్టర్లను పిలిపించి ట్రీట్‌మెంట్ చేయించారు. కానీ, శనివారం ఆ మూగజీవం ప్రాణం విడిచింది. దాంతో ఊరి జనాలు తమ సొంత మనిషి చనిపోయినంత ఆవేదనతో ఏడ్చారు.తమపై ఎంతో ప్రేమ చూపించిన ఆ ఆంబోతుకు ఊరంతా కలిసి దండలు వేసి, బ్యాండ్ మేళాలు, డీజేలతో ఊరేగిస్తూ అంతిమయాత్ర చేశారు. ఊరి ఆడబిడ్డలు కన్నీళ్లతో హారతులిచ్చి సాగనంపిన తీరు మనుషుల మమకారానికి అద్దం పట్టింది.

## న్యూజిలాండ్‌లో కన్నీళ్లు పెట్టుకున్న ప్రధాని మోదీ..

### ఆ గిఫ్ట్‌ను చూపిస్తూ స్టేజ్ పైనే భావోద్వేగం!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** న్యూజిలాండ్‌లో పర్యాటనలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇయ్యాల ఆక్లాండ్‌లో జరిగిన ఒక భారతీయ కమ్యూనిటీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ కమ్యూనిటీ పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇలా అన్నారు.. "40 సంవత్సరాల తర్వాత ఈరోజు ఒక భారత ప్రధానమంత్రి న్యూజిలాండ్‌ను సందర్శించారు. 140 కోట్ల మంది భారతీయుల శుభాకాంక్షలను మీకు అందించడం నాకు లభించిన గొప్ప గౌరవం" ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టేజ్‌పై భావోద్వేగానికి గురయ్యారు. తాను భారత రాజకీయాల్లో క్రియాశీలకంగా లేని రోజుల్లో, ప్రభుత్వంలో భాగంగా లేని రోజుల్లో, సుమారు 25 నుంచి 30 ఏళ్ల క్రితం నాటి విషయాలను ఈ వేదికపై నుంచి ఆయన గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రధానమంత్రిగా ఇది నా మొదటి పర్యటన కావచ్చు, కానీ 25 – 30 సంవత్సరాల క్రితం, నేను ఏ ప్రభుత్వంలోనూ భాగం కానప్పుడు, రాజకీయాల్లో అంతగా క్రియాశీలకంగా లేనప్పుడు, నాకు న్యూజిలాండ్‌ను సందర్శించే అవకాశం లభించింది. ఆ సమయంలో, నాకు గిఫ్ట్‌గా ఒక మఫ్లర్, ఒక టోపీ, ఒక జత చేతి తొడుగులు ఇచ్చారు. ఈ రోజు నేను ఆ రోజు నాకు గిఫ్ట్‌గా వచ్చిన మఫ్లర్‌ను ధరించి మీ మధ్యకు వచ్చాను. దీనిని 25 -- 30 సంవత్సరాల క్రితం న్యూజిలాండ్‌కు చెందిన ఒక స్నేహితుడు నాకు బహుమతిగా ఇచ్చారు. నేను దీనిని సంవత్సరాలుగా వాడుతున్నాను, ఈ రోజు మీ అందరి ప్రేమను నేను ఎలాగైతే వెలకట్టలేనిదిగా భావిస్తానో, అచ్చం దీనిని కూడా అలాగే అమూల్యంగా భావిస్తాను" అని భావోద్వేగానికి గురయ్యారు.



## వికసిత్ భారత్-2047 లక్ష్యంతో టెక్నాలజీ విప్లవం..

### హైదరాబాద్‌కు 3 బుల్లెట్ ట్రైన్ కారిడార్లు.!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 11:** 'వికసిత్ భారత్–2047' లక్ష్య సాధనలో సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఇండస్ట్రీ లీడర్ టౌన్ హాల్' సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలో ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్, బుల్లెట్ ట్రైన్, రైల్వే ఆధునికీకరణ వంటి రంగాల్లో జరుగుతున్న మార్పులను వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమలో దాదాపు 10 లక్షల మంది నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరత ఉందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ అవకాశాన్ని భారత్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. దేశానికి ఎలక్ట్రానిక్స్, ఐటీ, చిప్ డిజైన్ రంగాల్లో ఇప్పటికే బలమైన పునాది ఉందని చెప్పారు.విద్యార్థులకు సెమీకండక్టర్ డిజైన్‌లో ప్రోత్సాహం అందించేందుకు సైనాప్సిస్, క్యాడెన్స్ వంటి అత్యాధునిక జుణూా టూల్స్‌ను 315 విశ్వవిద్యాలయాలకు ఉచితంగా అందించినట్లు వెల్లడించారు. విద్యార్థులు స్వయంగా చిప్‌లను డిజైన్ చేసి, మొహాలీలోని సెమీకండక్టర్ ల్యాబ్‌లో వాటిని తయారు చేసి పరీక్షించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలో చాలా కొద్ది విశ్వవిద్యాలయాలకే ఇలాంటి సదుపాయాలు ఉన్నాయని అన్నారు.

## ఇంకోసారి గిట్ల కాదు.. కల్యాణలక్ష్మి పైసలు డైరెక్టు ఖాతాల్నే!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 11:** తెలంగాణల కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పైసల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగే తిప్పలు తప్పుతాయి. ఇప్పటిదాకా ఇస్తున్న రూ. 1,00,116 చెక్కులను బంద్ చేసి, ఇకనుంచి డైరెక్ట్‌గా లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లలోనే వేసేందుకు డీబీటీ విధానం సర్కారు ప్లాన్ చేస్తోంది.ఎమ్మార్వో,




ఆర్డీవో ఆఫీసుల్లో పనులు ఎక్కువ దరఖాస్తులు నెలల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. చెక్కులు లేట్ అయి, వాటి డేట్ అయిపోవడంతో జనాలు ఇబ్బంది పడుతున్నారు.ఈ తిప్పలన్నీ పోవడానికి డిజిటల్ పోర్టల్ తెచ్చి పైసలు గపాగప్ అకౌంట్లలో వేయనున్నారు. అన్నట్టు.. ఎన్నికల్లో చెప్పినట్టు 'కల్యాణమస్తు'గా మార్చడం మాత్రం ఇంకా బాకీనే ఉంది!

## ఎంత ఖర్చైనా నేనున్నా..

### చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు రాజగోపాల్ రెడ్డి అభయం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకొని ఒక నిరుపేద కుటుంబానికి కొండంత అండగా నిలిచారు. తల్లిదండ్రులు లేక, తీవ్ర అనారోగ్యంతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఒక చిన్నారికి తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా పూర్తి ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చి పెద్ద మనసు చాటుకున్నారు.తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న తన మనవడిని బతికించాలంటూ ఒక వృద్ధుడు కన్నీరుమున్నీరవుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని ఆశ్రయించారు. తనకు ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని, ఆ చిన్నారి మాత్రమే తనకున్న ఏకైక ఆస్తి అని, ఎలాగైనా కాపాడాలని ఆ తాత ఎమ్మెల్యే కాళ్లపై పడి తన ఆవేదనను వెళ్లగక్కారు.ఆ వృద్ధుడి కష్టాన్ని చూసి చలించిపోయిన రాజగోపాల్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఆ చిన్నారి ప్రాణాలు కాపాడటానికి ఎంత ఖర్చైనా వెనకాడేది లేదని స్పష్టం చేశారు. తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ తో పాటు పూర్తి ఉచిత వైద్యం అందించి, బాబును మళ్లీ ఆరోగ్యంగా ఇంటికి పంపే బాధ్యత తనదేనని కొండంత భరోసా ఇచ్చారు. ఆపదలో ఉన్న తమను దేవుడిలా ఆదుకోవడానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యేకు ఆ వృద్ధుడు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతోంది.





## 1000 క్షిపణులు సిద్ధం..

### ఇరాన్‌కి ట్రంప్ సంచలన హెచ్చరిక

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** ఓ వైపు శాంతి చర్చలు అంటూనే మరోవైపు ఇరాన్ పై అమెరికా భారీ దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా డొనాల్డ్ ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ 'ట్రూత్ సోషల్' లో ఇరాన్‌ను ఉద్దేశించి చేసిన ఒక పోస్ట్ ప్రస్తుతం అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతోంది. అమెరికా అధ్యక్షుడైన తనను (ట్రంప్‌ను) హతమార్చేందుకు ఇరాన్ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందనే వార్తల నేపథ్యంలో ఆయన ఇరాన్‌కు మునుపెన్నడూ లేని విధంగా అత్యంత కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. ఇరాన్ గనుక అలాంటి సాహసానికి ఒడిగడితే ఆ దేశం సర్వనాశనం అవ్వడం ఖాయమని హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడిని – అంటే నన్ను హతమార్చడానికి, ఆ ప్రయత్నం చేయడానికి ఇరాన్ ప్రభుత్వం ప్రపంచవ్యాప్తంగా వివిధ వేదికల నుంచి హెచ్చరికలు జారీ చేస్తోంది. ఒకవేళ ఇరాన్ గనుక ఆ చర్యకు పూనుకుంటే.. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ లక్ష్యంగా 1000 క్షిపణులు సిద్ధంగా ఉంచామన్నారు.


## 117 సీట్లు కాదు.. కాంగ్రెస్‌కు 7 సీట్లు కూడా రావు.!

### కాంగ్రెస్‌పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు..



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 11:** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రంలో నీటి నిర్వహణ, రైతుల పరిస్థితి, కాళేశ్వరం ప్రాజెక్టు, రాజకీయ పరిణామాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను మాట్లాడేది రాజకీయ అంశాలపై కాదని, పూర్తిగా రైతుల ప్రయోజనాల కోసమేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో ప్రస్తుతం కేవలం 23% మాత్రమే నీరు ఉందని, మిగిలిన 77% సామర్థ్యం ఖాళీగా ఉందని పేర్కొన్నారు. రిటైర్డ్ ఇంజినీర్లు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసి కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి మేడిగడ్డతో సంబంధం లేకుండా నీటిని ఎత్తిపోయవచ్చని సూచించారని కేటీఆర్ తెలిపారు. రోజుకు 2 టీఎంసీల చొప్పున 100 రోజుల పాటు నీటిని లిఫ్ట్ చేస్తే సుమారు 200 టీఎంసీల నీటితో గోదావరి బేసిన్‌ను సస్యశ్యామలం చేయవచ్చని వారు సూచించారని చెప్పారు. అయితే ఈ సూచనలను అమలు చేయకుండా సీఎం భేషజాలకు పోతున్నారని ఆరోపించారు.

## ఏఐ వచ్చినా.. యుద్ధంలో గెలిచేది సైనికులే: రాజ్‌నాథ్ సింగ్



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి నూతన సాంకేతికతలు యుద్ధ స్వరూపాన్ని మారుస్తున్న ప్పటికీ, అంతిమంగా విజయాన్ని నిర్ణయించేది సంప్రదాయ సైనిక సామర్థ్యాలు, శిక్షణ పొందిన సైనికులు, దేశ సంకల్పమేనని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఇయ్యాల విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో 'ఐఎన్ఎస్ మహేంద్రగిరి' యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టిన అనంతరం ఆయన ప్రసంగించారు. భవిష్యత్ యుద్ధాలు ఏఐతో జరగవచ్చేమో గానీ, వాటిని గెలిచేది మాత్రం మన సైనికులు, విశ్వసనీయ సైనిక బలంతోనేనని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. "నూతన సాంకేతికతలు యుద్ధ స్వభావాన్ని మార్చిన మాట వాస్తవమే. కానీ, సంప్రదాయ యుద్ధ సామర్థ్యాల ప్రాధాన్యతను అవి ఏమాత్రం తగ్గించలేదు. యుద్ధం ప్రాథమిక సూత్రాలను నెరవేర్చడానికి బలమైన సంప్రదాయ సామర్థ్యాలు నేటికీ ఎంతో అవసరం. కేవలం కొత్త టెక్నాలజీపై ఆకర్షణతో సంప్రదాయ సైనిక శక్తిని నిర్లక్ష్యం చేసిన దేశాలు భారీ మూల్యం చెల్లించుకున్నాయని చరిత్ర మనకు గుర్తుచేస్తోంది" అని వివరించారు.




## 2027లో స్పేస్‌లోకి భారత వ్యోమగాములు..!

### మూన్ టార్గెట్‌గా స్పీడు పెంచిన ఇస్రో


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** భారత్ అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మక మైలురాయిని చేరుకునేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే చంద్రయాన్, ఆదిత్య-ఎల్1 వంటి విజయవంతమైన మిషన్లతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో), ఇప్పుడు దేశ తొలి మానవ అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ మిషన్‌పై దృష్టి సారించింది.

ఈ మిషన్ విజయవంతమైతే, 2040 నాటికి భారతీయ వ్యోమగాములను చంద్రుడిపైకి పంపాలన్న లక్ష్యానికి బలమైన పునాది పడనుంది.ఇస్రో ప్రణాళికల ప్రకారం 2027 తొలి త్రైమాసికంలో గగన్‌యాన్ మిషన్‌ను ప్రయోగించే దిశగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. తొలుత ఈ మిషన్‌ను 2025లో చేపట్టాలని భావించినప్పటికీ, కోవిడ్-19 మహమ్మారి కారణంగా పలు పరీక్షలు వాయిదా పడ్డాయి. దీంతో షెడ్యూల్‌ను సవరించి 2027కు మార్చారు. ప్రయోగానికి సంబంధించిన ఖచ్చితమైన తేదీని త్వరలో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. గగన్‌యాన్ మిషన్ ద్వారా నలుగురు భారతీయ వ్యోమగాములు భూమికి సుమారు 400 కిలోమీటర్ల ఎత్తులోని లో-ఎర్త్ ఆర్బిట్‌లోకి వెళ్లనున్నారు. అక్కడ సుమారు మూడు రోజుల పాటు వివిధ శాస్త్రీయ ప్రయోగాలు, అంతరిక్ష పరిస్థితులపై అధ్యయనం చేసి తిరిగి భూమిపైకి రానున్నారు. ఈ మిషన్ కోసం ఎంపికైన వ్యోమగాములకు ఇప్పటికే ప్రత్యేక శిక్షణ కొనసాగుతోంది.

## ఒడిశాలో 'రథయాత్ర'వివాదం తీవ్రం

### 'ఇస్కాన్'కు కలింగ సేన మాస్ వార్నింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** ఒడిశాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పూరీ జగన్నాథుని క్షేత్ర రథయాత్ర నిర్వహణ సమయం పై ఇస్కాన్, స్థానిక సామాజిక–రాజకీయ సంస్థ 'కలింగ సేన' మధ్య తీవ్ర వివాదం తారా స్థాయికి చేరింది. సాంప్రదాయ క్యాలెండర్‌కు విరుద్ధంగా, శాస్త్ర విరుద్ధమైన సమయాల్లో 'ఇస్కాన్' సంస్థ రథయాత్రలను నిర్వహిస్తోందని ఆరోపిస్తూ కలింగ సేన ఒడిశా వ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే భువనేశ్వర్‌లోని ఇస్కాన్ ఆలయం వెలుపల కలింగ సేన శ్రేణులు భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టాయి.అయితే, పూరీ జగన్నాథ సంస్కృతి ప్రకారం ఏటా నిర్దేశిత తిథి, సమయాల్లో మాత్రమే రథయాత్ర నిర్వహిస్తారు. కానీ ఇస్కాన్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా తమకు నచ్చిన సమయాల్లో ఉత్సవాలను జరుపుతోందని కలింగ సేన ఆరోపిస్తోంది. శాస్త్రోక్తంగా, సాంప్రదాయబద్ధంగా ఒకే షెడ్యూల్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా రథయాత్రలు నిర్వహించాలని పూరీ గజపతి మహారాజా దిబ్యసింగ్ దేబ్ చేసిన విజ్ఞప్తిని ఇస్కాన్ తోసిపుచ్చిందని కలింగ సేన మండిపడుతోంది. జగన్నాథుని ప్రథమ సేవకుడిగా భావించే గజపతి మహారాజాని ఇస్కాన్ అవమానించిందంటూ వారు ఫైర్ అవుతున్నారు.



## వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం..


### 19కు చేరిన తెలుగు పర్యాటకుల మృతుల సంఖ్య

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** వియత్నాంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఫు క్వాక్ ద్వీపం సమీపంలో భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు ఒక్కసారిగా తీవ్రమైన అలలకు బోల్తా పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 19 మంది తెలుగు పర్యాటకులు జలసమాధి అయ్యారు. వెంటనే రంగంలోకి దిగిన సహాయ బృందాలు రక్షణ చర్యలు చేపట్టారు. స్థానిక అధికారులతో కలిసి నేవీ సిబ్బంది సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 11: 30 గంటలకు బోటు ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. ఓ మొబైల్ కంపెనీ తరపున డీలర్స్ టూరిస్ట్‌లుగా వెళ్లారు.



ఏపీ నుంచి 30, తెలంగాణ నుంచి 45 మంది వెళ్లారు. ప్రమాదం జరిగిన సమయంలో ఎవరూ కూడా లైఫ్ జాకెట్లు వేసుకోలేదని ప్రత్యక్ష సాక్షి శ్రీనివాస్ ఎన్టీవీకి తెలిపాడు.

## భారత్- న్యూజిలాండ్ ఉమ్మడి ప్రయాణానికి అసలైన దిశానిర్దేశకులు ప్రవాసులే : ప్రధాని మోదీ



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** భారత్–న్యూజిలాండ్ సంబంధాలకు ఇరుపక్షాల నుంచి అపార మద్దతు లభిస్తోందని ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. ఇరుదేశాల ఉమ్మడి సహకారంతో అద్భుత ప్రయాణం సాగుతోందన్నారు. ఉమ్మడి విజయానికి అసలైన దిశానిర్దేశకులు ప్రజలేనని ప్రశంసించారు. ఆక్లాండ్‌లో ప్రవాసుల కోసం నిర్వహించిన 'కియా ఓరా మోదీ' కార్యక్రమంలో భారతీయులను ఉద్దేశించి ప్రసగించారు. ఈ ప్రయాణం విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకు ఉందన్నారు. ఈ ప్రయాణానికి అసలైన నావికులు ప్రవాస భారతీయులే అని చెప్పారు. న్యూజిలాండ్ నలుమూలలా భారతీయులు విస్తరించి ఉన్నారని, ఈ స్వర్ణయుగానికి నావికులు మీరేనన్నారు."భారత్–న్యూజిలాండ్ సంబంధాల్లో అందమైన జ్ఞాపకాలు, స్నేహం, విలువలతో పాటు ఒక బలమైన నిబద్ధత కూడా ఉంది. ఇక్కడ శతాబ్దాలుగా ఒక పదం ప్రజలను కలుపుతూ వస్తోంది – అదే 'వాకా' 'వాకా' అంటే కేవలం ఒక నౌక పేరు మాత్రమే కాదు. అది మన ఇరుదేశాల ఉమ్మడి ప్రయాణానికి ప్రతీక. నేడు భారత్–న్యూజిలాండ్‌కు చెందిన ఇదే 'వాకా' ఓ సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. మనముందు అవకాశాలతో నిండిన విశాలమైన సముద్రం ఉంది. వీచే గాలులు మనకు అనుకూలంగా ఉన్నాయి, సముద్రపు కెరటాలు మనకు తోడుగా ఉన్నాయి. అపారమైన సంకల్ప బలానికి ప్రతీకైన నీలి ఆకాశం మనతో ఉంది. మనం సాధించడానికి ఇంకా ఎంతో ఉంది. ఈ ప్రయాణంలో మనం తప్పక విజయం సాధిస్తామని నాకు తెలుసు" అన్నారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# గవర్నమెంట్ నౌకరి కోసం ఘోరం..
## కన్న అయ్యఅమ్మను లేపేసిన కూతురు ఖతర్నాక్ పోరీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** గవర్నమెంట్ జాబ్ కోసం, ఆస్తి కోసం కన్నతల్లిని కార్లతో గుద్ది చంపిన ఒక పోరి కథ ఇప్పుడు దేశవ్యాప్తంగా రచ్చ లేపుతోంది భాయ్! జైపూర్‌లో ఎల్‌ఎల్‌బీ చదువుతున్న ఆయుషి అనే పోరి, జూలై 3న తన తల్లి నీరజ శర్మను స్కార్పియోతో గుద్దించి యాక్సిడెంట్ లాగా సీన్ క్రియేట్ చేసింది. పోలీసులు సీన్ లోకి ఎంటరై ఆయుషితో పాటు ఏడుగురిని లోపల వేశారు.

ట్విస్ట్ ఏందంటే.. అంతకుముందే అనారోగ్యంతో ఉన్న తన తండ్రి ఫీడింగ్ ట్యూబ్ పీకేసి చంపేసిందని, ఆ తర్వాతే ఆ నౌక కోసం తల్లిని కూడా లేపేసిందని ఇప్పుడు బంధువులు ఇంకో కేసు పెట్టారు. దివ్యాంగుడైన తమ్ముడిని తల్లి ఎక్కువ ప్రేమిస్తోందనే కసితో, చట్టాల మీద గ్రిప్ ఉన్న ఈ పోరి పక్కా ప్లాన్‌తో ఈ మర్డర్ స్కెచ్ వేసింది. పోలీసులు ఇప్పుడు ఈ కిల్లర్ పోరి బ్యాక్ గ్రౌండ్ మొత్తం లాగుతున్నారు..





## అందాల భాగ్యశ్రీ బోర్సే..
### లెనిన్‌లో భారతి పాత్ర స్టిల్స్ వైరల్..



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 11:** అఖిల్ అక్కినేని హీరోగా నటించిన లెనిన్ మూవీ నిన్న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలో కథానాయికగా నటించి భాగ్యశ్రీ బోర్సే సోషల్ మీడియాలో ఫోటోలను పోస్టు చేసింది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ.. భారతి పాత్రలో నటిస్తోంది. భారతి పాత్ర స్టిల్స్‌ను షేర్ చేసింది.




## మరి ఇంత అందమా.. చూస్తే మైమరచిపోరు పోరగాళ్లంతా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 11:** 2023లో తెలుగు తెరకు పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ అనుక్రీతి వాస్. తన వయ్యారాలతో తెలుగు ప్రేక్షకులకు చెమటలు పట్టించింది. తాజాగా ఈ కోమలి సోషల్ మీడియా వేదికగా కొన్ని పిక్స్ షేర్ చేసింది. ఈ ఫోటోలను చుసిన కుర్రకారు క్రేజీ కామెంట్స్ పెడుతూ షేర్ చేస్తున్నారు. ఇక మీరు కూడా ఈ ట్రెండీ ఫోటోపై ఓ లుక్కెయ్యండి.


## ఎద అందాలతో హీటెక్కిస్తున్న హాట్ బ్యూటీ నేహా శర్మ

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 11:** హాట్ అందాలతో చిత్తుచేస్తోంది బాలీవుడ్ బ్యూటీ నేహా శర్మ. చిరుత చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. తెలుగు, హిందీ, తమిళం, మళయాళం చిత్రాల్లో నటించింది. తన అందం, నటనతో ప్రేక్షకులను మెప్పించింది.



## లెనిన్ తొలి రోజు కలెక్షన్ ఎంతంటే?
### అఖిల్ గట్టిగానే కొట్టాడు భయ్యా..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 11:** అక్కినేని అఖిల్ నటించిన తాజా చిత్రం లెనిన్. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీలు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం నిన్న (జూలై 10) ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక మొదటి రోజు ఈ చిత్రం 16.7 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం ఓ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. కాగా.. అఖిల్ కెరీర్‌లో తొలి




రోజు అత్యధిక కలెక్షన్లు ఇవే. ఈ నేపథ్యంలో ఆయన అభిమానులు పండగ చేసుకుంటున్నారు. అఖిల్, భాగశ్రీ బోర్సే నటనకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. ఇక నేడు శనివారం, రేపు ఆదివారం కావడంతో ఈ చిత్ర కలెక్షన్లు భారీగా పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



## పలుచటి చీరలో మెస్మరైజ్ చేస్తున్న ఖుషి కపూర్


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 11:** అతిలోక సుందరి శ్రీదేవి, ప్రముఖ నిర్మాత బోనీ కపూర్‌ల ముద్దుల కూతురు ఖుషి కపూర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు.2023లో విడుదలైన హిందీ చిత్రం 'ది ఆర్చీస్' ద్వారా వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ, ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకున్నప్పటికీ ఇప్పటివరకు కెరీర్‌లో ఆశించిన స్థాయి విజయాన్ని మాత్రం అందుకోలేకపోయింది. సినిమాల కంటే సోషల్ మీడియాలోనే ఎక్కువగా అభిమానులతో టచ్‌లో ఉండే ఖుషి కపూర్, ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫొటోలను పంచుకుంటూ నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



## అర నిమిషంలో రెండు వందల ముద్దులు..
### గిన్నిస్ బుక్ లో బ్రెజిల్ లవర్స్ కిక్కులు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** బ్రెజిల్‌కు చెందిన ఓ లవ్ బర్డ్స్ జోడి గిన్నిస్ రికార్డ్‌తో గట్టిగా సౌండ్ చేసింది బాయ్.. అంతర్జాతీయ ముద్దుల దినోత్సవం నాడు.. వృత్తిరీత్యా డాక్టర్లయిన రెనాటో, నయారా అనే లవర్స్ కేవలం 30 సెకన్లలో ఏకంగా 195 ముద్దులు పెట్టుకుని వరల్డ్ రికార్డ్ కొట్టేసారు. పోరగాడు రెనాటోకి ఆల్రెడీ చాలా రికార్డులు ఉన్నాయి. పైగా తనకు ఏడీహెచ్‌డీ సమస్యను దాటుకుని మరీ ఈ రికార్డు కొట్టాడు. "మన ప్రేమ ముద్దు.. గిన్నిస్ రికార్డులో వద్దు" అంటూ ఈ జోడి రచ్చ లేపింది. ఇక్కడితో ఆగకుండా.. నెక్ట్స్ వన్ మినిట్ రికార్డ్‌పై కూడా కన్నేసింది ఈ ఖతర్నాక్ జంట!


## డ్రైవ్‌లో పెట్టిండు దొంగ వీడియోల లోడు..
### గూగుల్ అలర్ట్‌తో పలికింది నిందితుడి బెండు!




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 11:** గూగుల్ డ్రైవ్ మన పర్సనల్ అనుకుని ఇష్టం వచ్చినట్లు వాడితే జైలు ఊచలు లెక్కపెట్టాల్సిందేనని కాన్పూర్ పోరగాడి కథ నిరూపించింది భాయ్! ఒక కిలేడీ గాడు ఆడపిల్లల ప్రైవేట్ వీడియోలను, చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను తన గూగుల్ డ్రైవ్‌లో దాచిపెట్టాడు. ఇంకేముంది.. గూగుల్ సెక్యూరిటీ సిస్టమ్ ఆ అనుమానాస్పద కంటెంట్‌ను పక్కగా కనిపెట్టి, పోలీసులకు గట్టిగా అలర్ట్ పంపింది. గూగుల్ ఇచ్చిన ఈ-మెయిల్, ఐపీ అడ్రస్ లీకులతో సైబర్ పోలీసులు సీన్‌లోకి ఎంటరై నిందితుడిని నడిరోడ్డుపై లేపేశారు. వాని దగ్గరున్న రెండు మొబైల్ ఫోన్‌లను గుంజుకుని లోపల వేశారు. గూగుల్ డ్రైవ్ అనేది పర్సనల్ క్లౌడ్ ముచ్చటే అయినప్పటికీ.. ఇలాంటి తప్పుడు పనులు చేస్తే గూగుల్ మామ ఊరుకోడు, సీదా పోలీసుల చేతికి చిక్కడం ఖాయం అంటూ పబ్లిక్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు!

## కొరియన్ కనకరాజు టీజర్ విడుదలకి ముహూర్తం ఖరారు

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 11:** మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రస్తుతం మెర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కొరియన్ కనకరాజు' చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో యంగ్ బ్యూటీ రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఈ సినిమాను ఆగస్టు 7న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సినిమా విడుదలకు ఎక్కువ సమయం లేకపోవడంతో ప్రమోషన్స్‌ను వేగవంతం చేయాలని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం.ఇందులో భాగంగా వచ్చే వారం 'కొరియన్ కనకరాజు' టీజర్‌ను విడుదల చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. టీజర్ కూడా ఆకట్టుకుంటే ఆ అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై రాధాకృష్ణ జాగర్లమూడి (క్రిష్), వై. రాజీవ్ రెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, వంశీ కృష్ణారెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396